KANCHARLA
# మనసులో మాట
నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక
## రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
సోమవారం 18 మే 2026 పేజీలు : 8

# నెల్లూరులో సామాన్యుడిలా మంత్రి నారాయణ

- మోదీ, బాబు బాటలో ప్రోటోకాల్‌కు స్వస్తి
- 52.5 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి నారాయణ
- గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసింది
- నెల్లూరును రాష్ట్రంలోనే 'రోల్ మోడల్'గా తీర్చిదిద్దుతాం: మంత్రి నారాయణ
- దోమలు లేని నగరంగా నెల్లూరు.. పేద పిల్లలకు ఆస్తిగా విద్య
- చంద్రబాబు, లోకేష్ కృషితో ఏపీకి 25 శాతం దేశీయ పెట్టుబడులు - మంత్రి నారాయణ



**నెల్లూరుజిల్లా బ్యూరో ( మనసులో మాట )మే17:** ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు బాటలో నడుస్తూ మంత్రి నారాయణ నెల్లూరులో కాన్వాయి, ప్రోటోకాల్ హంగులు లేకుండా సాదాసీదాగా ఒకే వాహనంలో పర్యటించి సామాన్యుడిలా ప్రజలతో మమేకమయ్యారు.అదివారం 3వ డివిజన్ సాదావారి పాలెంలో 24 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ డ్రైన్ పనులకు ఆయన శంకుస్థాపన చేసారు.సాదావారిపాలెం లో వీధి వీధి తిరుగుతూ స్థానికులను ఆప్యాయంగా పలకరించిన మంత్రి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆత్మకూరు బస్టాండు వద్ద 28.5 లక్షలతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డును ప్రారంభించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు.దాతల సహకారంతో కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను వీఆర్సీ తరహాలో ఆధునీకరిస్తూ, పేద పిల్లలకు విద్యను ఆస్తిగా ఇచ్చే గొప్ప కార్యక్రమాన్ని చేపట్టామని పేర్కొన్నారు.. నెల్లూరులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి చేసి దోమలు లేని నగరంగా మారుస్తామని, కాలువల ఆధునీకరణ ద్వారా నగరానికి ముంపు ముప్పు తప్పిస్తామని హామీ ఇచ్చారు.గత ప్రభుత్వం అవకతవకలకు పాల్పడి,అస్తవ్యస్త పాలనతో పరిశ్రమలను వెనక్కి పంపేసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పూర్తిగా చిన్నాభిన్నం చేసిందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పరిశ్రమల స్థాపనతోనే అభివృద్ధి సాధ్యమనే నిజాన్ని గత పాలకులు విస్మరించారని, అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు, యువనేత లోకేష్ పరిశ్రమల స్థాపనపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు.దేశంలోకి వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో ఏకంగా 25 శాతం పెట్టుబడులను ఆంధ్రప్రదేశ్‌కే తీసుకువచ్చారని వెల్లడించారు. ఇప్పుడిప్పుడే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతోందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ కచ్చితంగా నెరవేరుస్తామని పునరుద్ఘాటించారు. ప్రస్తుతం నెల్లూరులో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని, భవిష్యత్తులో ఈ నగరాన్ని రాష్ట్రానికే రోల్ మోడల్‌గా నిలుపుతామని పేర్కొన్నారు.అనంతరం మంత్రి నారాయణ జేమ్స్ గార్డెన్ లో ఇటీవలే ప్రారంభించిన భాస్కర్ ఆర్థోపెడిక్ ఆసుపత్రిని సందర్శించారు.అక్కడ ఏర్పాటు చేసిన అధునాతన వైద్య పరికరాలను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, మేయర్ సుజాత అశోక్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, రంగనాథ స్వామి ఆలయ చైర్మన్ - మిగతా వార్త 2లో



# పబ్లిక్ స్థలం ఆక్రమణ

## చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు

**వెంకటగిరి మే 17 (మనసులో మాట)..** తిరుపతి జిల్లా వెంకటగిరి మండలంలోని పెట్లూరు సచివాలయ పరిధిలో రెండు పంచాయతీలు కలిపి మొగలుగుంట పెట్లూరు పేద ప్రజలకు ఇంటి స్థలాలు ప్రభుత్వ భూములు కేటాయించారు. గత ప్రభుత్వంలో స్థలాన్ని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా సుమారు 30 లక్షలు తో చదును చేసి లే ఔట్ వేసి సుమారు 143 ప్లాట్లుగా విభజించి పై భాగాన పబ్లిక్ పర్పస్ గుడి బడి,కి గాను స్థలాన్ని కేటాయించడం జరిగింది. గత ప్రభుత్వం లో ఉన్న వెంకటగిరి శాసనసభ్యులుగా ఆనం రామనారాయణ రెడ్డి పేద ప్రజలకు పట్టాలు పంపిణీ చేశారు, అందులో కొంతమంది ప్రభుత్వ గృహాలు నిర్మించుకుని నివసించుకుంటున్నారు. అక్కడ నివసించే ప్రజలకు గుడిబడికి కేటాయించిన స్థలాన్ని ఆదివారం గుర్తు తెలియని వ్యక్తులు జెసిబి తో చదును చేసి ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారు. అప్రమత్తు లేఔట్ లో ఇంటి స్థలాలు వచ్చిన ప్రజలు బడికి గుడికి స్థలం - మిగతా వార్త 2లో



# పెండింగ్ లో వున్న కూరగాయల మార్కెట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే పాశం

గూడూరు ( మనసులో మాట ) మే 17:గూడూరు పట్టణంలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులన్నీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తి చేయడం జరిగిందని నూతనంగా కూరగాయల మార్కెట్ ప్రజలకు అందుబాటులోకి వచ్చిందని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు.

గూడూరు పట్టణంలోని ఐసిఎస్ రోడ్డు లో నిర్మించిన కూరగాయల మార్కెట్ షాపుల సముదాయాన్ని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ టెంకాయ కొట్టి పూజలు నిర్వహించి ప్రారంభించారు మార్కెట్ వ్యాపారస్తులు ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు లాటరీ పద్ధతి ద్వారా వ్యాపారస్తులకు షాపులను కేటాయించారు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేస్తున్నామని గత వైసీపీ ప్రభుత్వంలో నూతన కూరగాయల మార్కెట్ను అస్తవ్యస్తంగా నిర్మించి నిరుపయోగంగా వదిలేశారని - మిగతా వార్త 2లో



# అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభం



**గూడూరు (మనసులో మాట) మే 17:** పేదవారు నివసించే ప్రాంతంలో అందరికీ అందుబాటులో పెద్ద మసీదు వద్ద అర్బన్ హెల్త్ సెంటర్ను ప్రారంభించడం సంతోషంగా ఉందని పెండింగులో ఉన్న అభివృద్ధి పనులన్నీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తి చేస్తున్నామని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు.గూడూరు పట్టణంలోని పెద్ద మసీదు వద్ద ఒక కోటి 27 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సైకిల్ తొక్కుతూ హెల్త్ సెంటర్ కు విచ్చేశారు పూజల నిర్వహించి హెల్త్ సెంటర్ ను ప్రారంభించారు వైద్య పరికరాలు గదులను పరిశీలించారు - మిగతా వార్త 2లో



# తెలంగాణ ఎంసెట్‌లో మైదుకూరు విద్యార్థి త్రిలోక్ రాయల్‌కు 3,921వ ర్యాంక్

**మైదుకూరు, మనసు లో మాట,మే 17,** తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన ఎంసెట్ (తెలంగాణ ఎం సెట్)ఫలితాలలో వైఎస్సార్ కడప జిల్లా మైదుకూరు పరిధిలోని సాయినాథపురానికి చెందిన - మిగతా వార్త 2లో



# పబ్లిక్ స్థలం ఆక్రమణ

## చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు

– మొదటి పేజీ తరువాయి లేకపోతే ఏం చేయాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల ఉన్నత అధికారులు ఈ స్థలాన్ని పరిశీలించి గుడికి బడికి కేటాయించిన స్థలంలో బోర్డు ఏర్పాటు చేయాలని ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్న వారిని గుర్తించి సత్తుపల్లి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభం

– మొదటి పేజీ తరువాయి డాక్టర్లకు పలు సూచనలు తెలియజేశారు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ గతంలో మలేరియా కేంద్రంగా ఉన్న ఈ ప్రాంతం నిరుపయోగంగా మిగిలిపోయిందని గత వైసీపీ ప్రభుత్వంలో శంకుస్థాపన చేసి వదిలేసారని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వేగవంతంగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు ఈ ప్రాంతంలో ఎక్కువగా పేదవారిని నివసిస్తున్నారని వారికి హెల్త్ సెంటర్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు డాక్టర్లు సిబ్బంది సక్రమంగా వైద్య సేవలు అందించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు నాయకులు కిరణ్ కుమార్ ,ముని గిరీష్ ,అల్లి భాష ,భాస్కర్ రెడ్డి చెంచురామయ్య రహీం శ్రీనివాసులు మట్టం శ్రావణి లీలావతి భారతి కల్పన ప్రణీత్ యాదవ్ ఓం చరణ్ చంద్రనిల్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎంసెట్‌లో మైదుకూరు విద్యార్థి త్రిలోక్ రాయల్‌కు 3,921వ ర్యాంక్

– మొదటి పేజీ తరువాయి బొమ్మిశెట్టి త్రిలోక్ రాయల్ ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఇంజనీరింగ్ విభాగంలో ఆయన 3,921వ ర్యాంక్ సాధించారు.

త్రిలోక్ రాయల్ తండ్రి బొమ్మిశెట్టి మోహన్ ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ కాగా, తల్లి లక్ష్మీ రమణమ్మ గృహిణి.

ఈ సందర్భంగా త్రిలోక్ రాయల్ మాట్లాడుతూ ఈ ఏడాది తెలంగాణ ఎంసెట్ ప్రశ్నపత్రం అత్యంత కఠినంగా వచ్చినప్పటికీ మంచి ర్యాంక్ సాధించడం సంతోషంగా ఉందన్నారు. తన ప్రధాన దృష్టి అంతా ప్రస్తుతం జేఈఈ అడ్వాన్స్ (జీజుజు ాాఎఝుఅషెవఎ) పరీక్షపైనే ఉందని పేర్కొన్నారు.

ఇటీవలే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో కూడా తాను 97% మార్కులతో, పదవ తరగతిలో 561 మార్కులతో ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు.

భవిష్యత్తులో ఒక మంచి ఇంజనీర్‌గా ఎదిగి సమాజానికి సేవ చేయడమే తన ప్రధాన ధ్యేయమని త్రిలోక్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంసెట్‌లో మంచి ర్యాంక్ సాధించిన త్రిలోక్‌ను పలువురు ప్రముఖులు, స్థానికులు అభినందించారు.

# తంత్ర జ్యోతిష్యంలో మరో ఘనత సాధించిన చింతా రుక్మాంగదరావు

**పెనుమూరు, మే 17(మనసులో మాట):** చిత్తూరు జిల్లా పెనుమూరు గ్రామానికి చెందిన ప్రముఖ తంత్ర జ్యోతిష్యులు చింతా రుక్మాంగద రావు మరో అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. చెన్నైలో యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు.




తంత్ర జ్యోతిష్య రంగంలో విశిష్ట సేవలు అందిస్తూ, అనేక మందికి ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం అందిస్తున్న చింతా రుక్మాంగదరావు ఇప్పటికే “జ్యోతిష్య రత్న”, “జ్యోతిష్య సామ్రాట్” వంటి ప్రతిష్ఠాత్మక బిరుదులను సొంతం చేసుకున్నారు. ఇప్పుడు గౌరవ డాక్టరేట్ అందుకోవడం ఆయన ప్రతిభకు మరో మైలురాయిగా నిలిచిందని అభిమానులు, మిత్రులు, ప్రజలు అభినందిస్తున్నారు. తంత్ర జ్యోతిష్య శాస్త్రంపై విశేష పట్టు, లోతైన అవగాహనతో ఆయన ఎన్నో సంవత్సరాలుగా సేవలందిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందారు. గ్రామీణ ప్రాంతం నుంచి జాతీయ స్థాయిలో అత్యున్నత గుర్తింపు పొందడం పెనుమూరు గ్రామానికి, ఉమ్మడి చిత్తూరు జిల్లాకు గర్వకారణమని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, అభిమానులు, మిత్రులు, బంధువులు చింతా రుక్మాంగదరావును ఘనంగా అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

# పెండింగ్ లో వున్న కూరగాయల మార్కెట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే పాశం

– మొదటి పేజీ తరువాయి మార్కెట్లో పూర్తిస్థాయిలో మాలిక వసతులు ఏర్పాటు చేసి నేడు ప్రారంభించడం జరిగిందని గతంలో ఉన్న వ్యాపారస్తులకే షాపులు లక్కీ డిప్ ద్వారా కేటాయించడం జరిగిందని వెల్లడించారు పంచాయతీ రాజ్ మరియు 15 ఫైనాన్స్ నిధులు వచ్చాయని దీని ద్వారా పట్టణంలో రోడ్లు డ్రైనేజీ కాలువలు త్వరలో పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు



ప్రధానమంత్రి పిలుపుమేరకు పెట్రోల్ వాడకం తగ్గించేందుకు పట్టణంలో జరిగే కార్యక్రమాలకు సైకిల్ పైనే వస్తానని వెల్లడించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు నాయకులు కిరణ్ కుమార్,భాస్కర్ రెడ్డి చెంచురామయ్య రహీం శ్రీనివాసులు మట్టం శ్రావణి లీలావతి భారతి కల్పన ప్రణీత్ యాదవ్ ఓం చరణ్ చంద్రనిల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదం లో చనిపోయిన రైతుకి ఐదు లక్షల పరిహారం

**తిరుపతి జిల్లా బ్యూరో మే 17(మనసులో మాట):** తిరుపతి జిల్లా బాలాయపల్లి మండలం నిండలి గ్రామంలో యల్లంరాజు దినకర్ రాజు తండ్రి లేట్ వెంకటకృష్ణమరాజు అను రైతు గత సంవత్సరం వ్యవసాయ పొలంలో విద్యుత్ ఘాతానికి గురై దురదృష్టవశాత్తు మరణించాడు.కేంద్ర విద్యుత్ అధారిధీ బాధ్యత ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాజపత్రం లోని నోటిఫికేషన్ 2/2017 మరియు 9ఆఫ్2023 రెగ్యులేషన్ అంటే విద్యుత్ ప్రమాదాల బాధితులకు పరిహారం ఇచ్చే విధానాన్ని ఈ నియమం నిర్దేశిస్తుంది ఇది 2017 లో ఏ పి ఈ ఆర్ సి అధికారికంగా జారీ చేసిన చట్టపరమైన నియమం. ఈ చట్ట ప్రకారం మృతిని విద్యుత్ ప్రమాద పరిహారం రిసిప్ట్ 940900/ఎఈ-ఐదు లక్షలు రూపాయలు తల్లి అయిన యల్లంరాజు వెంకటరమణమ్మకు అందజేసిన తిరుపతి జిల్లా భారతీయ జనతా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి కొండూరు వెంకట సుధాకర్ రాజు.



2003 విద్యుత్ చట్టం సెక్షన్ 53 ప్రకారం విద్యుత్ ఉత్పత్తి ప్రసారం పంపిణీ సమయంలో ప్రజలకు కలిగే ప్రమాదాల నుండి రక్షణ కల్పిస్తుంది అదేవిధంగా వ్యక్తులు మరియు ఆస్తి నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత కూడా విద్యుత్ శాఖ వారిది. సెక్షన్ 73 సి ప్రకారం విద్యుత్ ప్లాంట్లు మరియు లైన్ల నిర్మాణం నిర్వహణకు భద్రత ప్రమాణాలు నిర్దేశించడం కేంద్ర విద్యుత్ అధారిటీ బాధ్యత. 2023 లో నియమాలకు సవరణ చేసి లైసెన్సీ తప్పు లేకపోయినా కూడా పరిహారం తప్పనిసరిగా ఇవ్వాలని స్పష్టం చేశారు. సూత్రం మీద ఆధారపడింది అంటే విద్యుత్ సంస్థ నిర్లక్ష్యం ఉందో లేదో అనేది పట్టించుకోకుండా పరిహారం విద్యుత్తు ప్రమాద బాధితులకు ఇస్తుంది గతంలో ఎవరైనా వ్యక్తులు వ్యవసాయ పొలంలో , రోడ్డు మార్గాన వెళ్ళు సమయంలో , ఇళ్లల్లో , ఏదో విధంగా విద్యుత్తు ప్రమాదం వలన చనిపోయిన వ్యక్తులకు పరిహారం రాని ఎడల 2017 నాటి నియమం ప్రకారం మీకు నిర్దిష్ట కేసు కోసం సహాయం కావాలంటే స్థానిక విద్యుత్ కార్యాలయం లేదా లీగల్ ఎక్స్పర్ట్ ని కలిసి వారి కుటుంబ సభ్యులు మృతిని పరిహారాన్ని పొందగలరని కోరుతున్నాను ఎవరైనా విద్యుత్ ఘాతానికి గురై హాస్పిటల్ యందు వైద్యం కొరకు డబ్బులు కూడా చెల్లిస్తుంది అంతేకాకుండా వైకల్యం పొందితే 60% మరియు 40% వారికి 2 లక్షల రూపాయలు మరియు 60 వేల రూపాయలు చెల్లిస్తారు వైకల్య శాతం సర్టిఫికేట్ ప్రభుత్వ వైద్యాధికారి నుండి పొందాలి.అంతేకాకుండా పాలిచ్చే పశు వులు గేదెలు, ఆవులు మరియు మేక గొర్రె, పంది, ఎద్దులు, గుర్రాళ్ళు వీటికి కూడా పరిహారం అందిస్తారు ప్రధానమంత్రి జీవన బీమా యోజన మరియు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన మరియు ఈ-శ్రామ్ కార్డు కూడా ప్రతి ఒక్కరూ చేసుకొని ఉంటే ప్రమాదం శాత్తు మరణించిన తరువాత వారి కుటుంబ సభ్యులకు అదనంగా ఆర్థికంగా వారికి చేయూతగా తప్పకుండా ఉంటుంది. పై విషయాలను అందరూ తెలుసుకొని ముఖ్యంగా రైతులు, రైతు కూలీలు ప్రాణాలు మరియు పశువులను ఎక్కువగా నష్టపోతున్నారు మీరు నష్టపోకుండా ఉండాలని కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గారు మరియు మన రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అందజేస్తున్నారు ప్రతి ఒక్కరు తెలుసుకొని నష్టపోకుండా లబ్ధి పొందాలని కోరుకుంటున్నాను.

# నెల్లూరులో సామాన్యుడిలా మంత్రి నారాయణ

– మొదటి పేజీ తరువాయి లెక్కల వెంక రెడ్డి,3వ డివిజన్ కో-క్లస్టర్ శైలజ,ప్రెసిడెంట్ విజయమ్మ,,వైస్ ప్రెసిడెంట్ గోవర్ధన్,యూనిట్ ఇన్‌చార్జ్ గొట్టిపాటి కృష్ణ,45వ డివిజన్ ప్రెసిడెంట్ సుజన్,క్లస్టర్ ఇంచార్జ్ యశ్వంత్, కో-క్లస్టర్ ఇంచార్జ్ డాక్టర్ పోకల రవి, నాయకులు జడ్. శ్రీనివాసులు రెడ్డి , మహేష్ స్థానిక టిడిపి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## బహుజనుల ఆత్మీయ సమ్మేళనం

పలమనేరు మే 17 (మనసులో మాట) :బహుజన సమాజ నిర్మాణంలో భాగంగా 16.వ తేదీ ఆదివారం గంగవరం మండలంలోని మబ్బు వారి పేట రెండు ఎస్సీ కాలనీలు, అదేవిధంగా జె. కొత్తూరు బి.సి. కాలనీలో ప్రజలకు అంబేద్కర్ భావాలు, రాజ్యాంగం,హక్కులు, చట్టాలపై హైకోర్టు న్యాయవాది, పుణ్యమూర్తి చింతమాకుల, నాంపల్లి శివాజీ,డి.వి. మునిరత్నం, నారాయణ శెట్టి, ఆనంద్, బృందం అవగాహన కల్పించడం జరిగిందన్నారు.విధంగా ఈనెల 31 వ తారీకు గంగవరం ప్లే ఓవర్ సమీపంలో ఉన్న ఎస్ .ఫంక్షన్ హాల్ నందు జరుగు బహుజనుల ఆత్మీయ సమ్మేళనం, వన భోజనాల కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. అందుకు ప్రజలకు విషయాలన్నీ గ్రహించిన అనంతరం తప్పక హాజరై బహుజనుల ఉనికిని చాటుకుందామని భరోసా కల్పించారు.

## నేడు గంగమ్మ జాతరకు గంగ చాటు

### - డాక్టర్ మురుగన్



పలమనేరు మే 17( మనసులో మాట): పలమనేరు పట్టణ సమీపంలోని గంటవూరు బీ.సీ కాలనీలో గంగమ్మ జాతర కోసం గంగ చాటు చేపట్టినట్లు డాక్టర్ మురుగన్ తెలిపారు. మే 18వ తేదీ గంగ చాటు, మే 25వ తేదీ శిరస్సు మెరవణి, 26వ తేదీ గంగమ్మ తల్లి నిజరూప దర్శనం, 27వ తేదీ జలధి కార్యక్రమం జరుగుతుందని గంగమ్మ గుడి చైర్మన్ డాక్టర్ మురుగన్ తో పాటు కమిటీ మెంబర్లు గ్రామ ప్రజలు తెలిపారు.

## పెట్రోల్ డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ ఆర్డిఓ కి వినతి పత్రం

### - మాజీ ఎమ్మెల్యే



పలమనేరు మే 17 ( మనసులో మాట) : వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, పెట్రోలు, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ పలమనేరు పట్టణ ఆర్డీఓ భవాని గారికి పలమనేరు మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడ వినతిపత్రం సమర్పించబోతున్నారు.

తేది :18.05.2026, సోమవారం

సమయం ఉదయం 10గంటలకు

ప్రదేశం పలమనేరు. పట్టణంలోని సిల్క్ ఫామ్ వద్ద నుండి ప్రారంభం. కావున వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

# హెల్పింగ్ హాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో వృద్ధులకు నిరుపేదలకు, మంచాలు, దిండ్లు, దుప్పట్లు పంపిణీ

**శ్రీకాళహస్తి మే 17 (మనసులో మాట) :** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో హెల్పింగ్ హాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సేవా కార్యక్రమంలో నిరుపేదలు, వృద్ధులకు మంచాలు, దిండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సుధా ల్యాబ్ ఓనర్ హబీబ్ ఆర్థిక సహకారం అందించగా, పలువురు సామాజిక సేవకులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ సంస్థ వ్యవస్థాపకులు మునీర్ భాష, సుధా ల్యాబ్ ఓనర్ హబీబ్, ప్రముఖ న్యాయవాది రమేష్ బాబు, సామాజిక కార్యకర్త కొల్లు హరినాథ్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు నిరుపేదలు, వృద్ధులకు అవసరమైన మంచాలు, దుప్పట్లు, దిండ్లు అందజేసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా హెల్పింగ్ హాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో నిరుపేదలు, వృద్ధులు, ప్రత్యేక ప్రతిభావంతులకు నిత్యావసర సరుకులు, ఆహార పదార్థాలు, దుస్తులు అందజేస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వారికి అండగా నిలవడమే తమ సంస్థ లక్ష్యమని పేర్కొన్నారు. తుఫాన్ సెంటర్ ప్రాంతంలో పలువురు నిరుపేదలు సరైన మంచాలు లేక నేలపై పడుకుని ఇబ్బందులు పడుతున్నారని, పాములు, పురుగుల బెడదతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. దీంతో వారికి సహాయార్థం మంచాలు, దిండ్లు, దుప్పట్లు పంపిణీ చేసినట్లు వివరించారు. అదేవిధంగా చిన్నారులకు బట్టలు, పోషకాహార పదార్థాలు కూడా అందజేసినట్లు తెలిపారు.



మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో పాల్గొని అవసరమైన వారికి సహాయం చేయాలని వారు పిలుపునిచ్చారు. సమాజంలో ఉన్నవారు తమ వంతు సహకారం అందిస్తే ఎంతో మంది నిరుపేదల జీవితాల్లో మార్పు తీసుకురాగలమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజలు, సేవా సంస్థ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో రక్తదాన శిబిరం ఏర్పాటు అధిక సంఖ్యలో రక్తదానం చేసిన యువత

**శ్రీకాళహస్తి మే 17 (మనసులో మాట) :** శ్రీకాళహస్తి యువతరం సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన భారీ రక్తదాన శిబిరం విజయవంతంగా జరిగింది. సమాజ సేవా భావంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి పట్టణంలోని యువత పెద్ద సంఖ్యలో హాజరై స్వచ్ఛందంగా రక్తదానం చేసి తమ సేవా స్ఫూర్తిని చాటుకున్నారు. రక్తదానం చేయడానికి యువకులు ఉత్సాహంగా ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సై సుబ్బారెడ్డి, ఏరియా హాస్పిటల్ వైద్యులు డాక్టర్ మధు, విశ్వభారతి స్కూల్ కరస్పాండెంట్ శ్రీధర్ విచ్చేసి శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం రక్తదానం చేసిన యువకులకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం అనేది మహాదానమని, ఒకరి రక్తం మరొకరి ప్రాణాలను కాపాడగలదని పేర్కొన్నారు. ప్రస్తుతం అనేక మంది ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, అనారోగ్య సమస్యల కారణంగా రక్తం అవసరమై ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇటువంటి సమయంలో యువత ముందుకు వచ్చి రక్తదానం చేయడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు. ప్రతి ఆరోగ్యవంతుడు నిరంతరం రక్తదానం చేయాలని, దీనివల్ల సమాజానికి మేలు జరుగుతుందన్నారు. రక్తదానం ద్వారా మరొకరికి పునర్జన్మ ఇచ్చిన వారిగా నిలుస్తామని పేర్కొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న యువకులు కూడా రక్తదానం చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అవసరమైన వారికి తమ రక్తం ఉపయోగపడుతుందనే ఆలోచన ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందని తెలిపారు. సమాజంలో మరింత మంది యువత రక్తదానంపై అవగాహన పెంపొందించుకుని ఇటువంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన సేవా సమితి సభ్యులు, వైద్య సిబ్బంది, స్వచ్ఛంద కార్యకర్తలను అతిథులు అభినందించారు. కార్యక్రమంలో యువతరం సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్దృష్టి రచయితలకు అవసరం

### మంచి సమాజ నిర్మాణానికి పుస్తకాలే పునాదులు - పలమనేరు బాలాజి

**పలమనేరు మే 17( మనసులో మాట)** : ప్రస్తార ,విస్తార‘ సాహిత్య విమర్శా గ్రంథాలలో ఎమ్వీ రామిరెడ్డి తెలుగు కథా కవిత్వానికి సంబంధించి ఎంతో విలువైన విశ్లేషణ చేశారని తెలుగు సాహిత్య విమర్శకు ఈ రెండు పుస్తకాలు ఒక మేలిమి కూర్పు అని పలమనేరు బాలాజి అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభ్యుదయ రచయితల సంఘం వారు నిర్వహించిన 245 వ అంతర్జాల సమావేశంలో ఆదివారం ఉదయం స్థానిక కవి రచయిత విమర్శకులు పలమనేరు బాలాజి పాల్గొని, ఎమ్వీ రామిరెడ్డి సాహిత్య విమర్శా పుస్తకాలను పరిచయం చేసి విశ్లేషించారు. 26 మంది కవులను కవిత్వసంపుటాల గురించి 24 కథా సంపుటాలు సంకలనాల గురించి ఎమ్వీ రామిరెడ్డి రాసిన ‘విస్తార, ప్రస్తార ‘ గ్రంథాలలోని వ్యాసాలను పరిచయం చేసి ‘ మానవ సంబంధాల పరిరక్షణకు,ఉన్నత సమాజ స్థాపనకు స్త్రీల హక్కుల రక్షణకు, ప్రకృతి పర్యావరణ పరిరక్షణకు కవులు, రచయితలు చేసిన ప్రతిపాదనలను పలమనేరు బాలాజి వివరించారు.

మంచి పుస్తకాలు సమాజానికి అవసరమైన ఔషధాలు అని రచయితలకు భాష నుడికారం మీద పట్టుతో పాటు సమాజాన్ని లోతుగా పరిశీలించే అంతర్దృష్టి, శక్తి ఉన్నప్పుడే మంచి రచనలు వెలుగు చూస్తాయని విలువైన రచనలను ఎంపిక చేసి రచయితలకు విలువైన సూచనలు చేసి సహృదయ సంయమన సాహిత్య విమర్శ ద్వారా పాఠక లోకానికి విలువైన ఎన్నో మంచి పుస్తకాల గురించి ఎమ్వీ రామిరెడ్డి తెలియజేశారని బాలాజి అన్నారు.



చికాగో తెలుగు రచయితల సంఘం నిర్వాహకులు మెట్టుపల్లి జయదేవ్,రాష్ట్ర అభ్యుదయ రచయితల సంఘం నాయకులు, ఆచార్య రాచపాలెం, చంద్రశేఖర రెడ్డి, వల్లూరి శివప్రసాద్, పెనుగొండ లక్ష్మీనారాయణ, ఆనంద్ తుమ్మలూరి సురేష్ బాబు, కవులు రచయితలు జి.ఎస్ చలం, రోహిణి వంజారి, కవితశ్రీ, ఎమ్వీ రామిరెడ్డి, బండ్ల మాధవరావు, వంగాల సంపత్ రెడ్డి, వంకి రెడ్డి, రెడ్డెప్ప రెడ్డి, మూరిశెట్టి గోవింద్, కాశీ వరపు వెంకటసుబ్బయ్య, పేట యుగంధర్ ,పరిశోధక విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## హోంమినిస్టర్ అనిత చేతులమీదుగా నూతన టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రారంభం

**శ్రీకాళహస్తి మే 17 (మనసులో మాట) :** శ్రీకాళహస్తి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌ను సోమవారం రాష్ట్ర హోంమంత్రి అనిత ప్రారంభించనున్నట్లు డీఎస్పీ నర్సింహమూర్తి శ్రీకాళహస్తి వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఆదివారం వెల్లడించారు.

ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సీతాలంబ గుడి సమీపంలో కొత్త పోలీస్ స్టేషన్ ప్రారంభం కానుండడంతో ప్రజలకు మరింత వేగవంతమైన పోలీస్ సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని ఆయన అన్నారు.శ్రీకాళహస్తి పట్టణ అభివృద్ధిలో భాగంగా టూ టౌన్ పోలీస్ స్టేషన్ కీలకంగా మారనుందని, శాంతిభద్రతల పరిరక్షణకు ఇది మరింత దోహదపడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిఐ నాగరాజు పాల్గొన్నారు.

## నెట్వర్క్ ఆధ్వర్యంలో ముస్లిం పిల్లలకు ఉచిత ఖత్నా కార్యక్రమం



**నెల్లూరు / గూడూరు ( మనసులో మాట ) మే 17:** నెల్లూరు జిల్లా గూడూరు షాది మంజిల్ నందు మహమ్మదీయన్ వెల్ఫేర్ నెట్వర్క్ ఆధ్వర్యంలో ప్రముఖ కోవూరు డాక్టర్ మహబూబ్ బాషా చే గూడూరు పట్టణము, పరిసర ప్రాంతాల పేద ముస్లిం పిల్లలకు 100 మంది కి పైబడి ఆదివారం ఉచిత ఖత్న( ఒడుగులు) చేయించడమైనది. నెట్వర్క్ అధ్యక్షులు మహబూబ్ బాషా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నెట్వర్క్ గౌరవాధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ గత 17 సంవత్సరముల నుండి పేద ముస్లిం పిల్లలకు ప్రతి ఏటా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇస్లాంలో ప్రతి ముస్లిం పిల్లవానికి ఖత్న చేయించుట నిర్దేశించబడిందని తెలిపారు. పట్టణ ముస్లిం ప్రముఖులు సంఘటితంగా ముస్లిం పేద పిల్లల ఉన్నత విద్యకై పాటుపడాలని కోరారు. ఒడుగులు చేసుకున్న పిల్లలకు లలిత మెడికల్స్ యూసుఫ్ హుస్సేన్ ఉచితంగా మందుల ను అందజేశారు.ముఖ్య సలహాదారు అబ్దుల్ రహీమ్ మాట్లాడుతూ నెట్వర్క్ ద్వారా పేద ముస్లింలకు ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ప్రముఖులు దర్గా కమిటీ అధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్, అల్లి హుస్సేన్, అన్వర్, ఎం ఈ ఓ రవూఫు, షేక్ రఫీ, నాజర్, నజీమ్, షఫీ మౌలానా, జానీ భాష, గోల్డెన్ గౌస్, అహ్మద్ భాషా, ఓడూరు నాజర్, సానా వాజ్ ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ముస్లింలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తదనంతరం డాక్టర్ మహబూబ్ బాషా ని ముస్లింలు ఘనంగా సత్కరించారు.

# బాధిత కుటుంబానికి జనసేన అండ

### - పరామర్శించి రూ.21 వేల ఆర్థిక సహాయం అందజేసిన ఉయ్యాల ప్రవీణ్



**సూళ్లూరుపేట ( మనసులో మాట ) మే 17:** సూళ్లూరుపేట మండలంలోని అబాక గ్రామంలో ఆదివారం సూళ్లూరుపేట జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ , నాయుడుపేట ఏ ఎం సి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, శంకు సురేష్, ఆటల కృష్ణారావు సహకారం తో మండల అధ్యక్షుడు ఆవుల రమణ ఆధ్వర్యంలో బాధిత జనసేన కార్యకర్త దెయ్యాల శేఖర్ కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, తమ వంతు సహాయంగా రూ.21 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి పార్టీ తరపున అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం అదే గ్రామంలో నివసిస్తున్న సీనియర్ జర్నలిస్ట్ , ఐ డి జె ఎన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్ నివాసానికి వెళ్లి స్థానిక పరిస్థితులు, ప్రజా సమస్యలు తదితర అంశాలపై స్నేహపూర్వకంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో తొప్పాని బాబు, నాగరాజు, వంశీ, ధనంజయ, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య - ప్రేమలత




**ఏర్పేడు మే 17 (మనసులో మాట) :** తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం మడిబాక గ్రామపంచాయతీ రాజుల కండ్రిగ ఆదర్శ పాఠశాల నందు ఈరోజు ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నత స్థాయి విద్యా ప్రమాణాలు అందుబాటులో ఉన్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని మండల విద్యాశాఖ అధికారి ప్రేమలత పిలుపునిచ్చారు. ఈ రోజు రాజులకండ్రిగ గ్రామంలో నిర్వహించిన బడి పిలుస్తోంది ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెడ్ మాస్టర్ బాల సరస్వతి మాట్లాడుతూ ఇప్పటివరకు 26 మంది విద్యార్థిని విద్యార్థులు ఆదర్శ పాఠశాల స్కూల్ నందు చేర్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు, మెరుగైన మౌలిక సదుపాయాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రత్నకుమార్, అరుణ్ కుమార్,సు భాషిని,అరుణ్ కుమారి,గుండ్రాజు మురళి రాజు,మాజీ సర్పంచ్ కడివెల్ల చెంగల్ రాజు, శ్రీనివాసరాజులురాజు, సాంబశివరాజు, ప్రగతి వాలంటరీస్ పాల్గొని విద్యార్థులను బడిలో తెచ్చుకోవడం జరిగింది.

# మానవత్వం పరిమళించిన వేళ బహుజన యూత్ ఫోర్స్ కొండంత అండ

**- మానవత్వానికి ప్రతీకగా నిలుస్తున్న బహుజన యూత్ ఫోర్స్**

**అంబేద్కర్ ఆశయ సిద్ధాంతాలతో నిరుపేదలకు అండగా నిలుస్తున్న బహుజన యూత్ ఫోర్స్**

**- ఆపదలో ఉన్న ప్రతి నిరు పేదకు అండగా బహుజన యూత్ ఫోర్స్**





**నెల్లూరు /కోట ( మనసులో మాట )మే 17:** ఇటీవల నూతనంగా స్థాపించబడిన బహుజన యూత్ ఫోర్స్ సంస్థ ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ మానవత్వానికి ప్రతీకగా పేరు పొందుతుంది. ఇటీవల సోషల్ మీడియాలో వచ్చిన చిల్లకూరు మండలం రెట్టపల్లి గ్రామానికి చెందిన మందా పెంచలయ్య కుటుంబంలో ముగ్గురికి అనారోగ్య పరిస్థితులు బాగాలేక మంచానికే పరిమితం అయి పూట గడవక ఇబ్బందులు పడుతున్నారనే వార్తకు బహుజన యూత్ ఫోర్స్ నాయకులు ఎట్టికేలకు స్పందించి దాతల సహకారంతో న్యాయవాది పి.వి.రమణయ్య బహుజన యూత్ ఫోర్స్ గౌరవ సలహాదారులు ఐ.వి.రమణయ్య, దాసరి సుందరం చేతుల మీదుగా ఆ కుటుంబానికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని మరియు నిత్యవసర సరుకులను అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా బహుజన యూత్ ఫోర్స్ నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సిద్ధాంతాలతో బహుజన యూత్ ఫోర్స్ సంస్థ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలతో నిరుపేదలకు అండగా నిలుస్తూ ముందుకు సాగుతామని తెలిపారు. మందా పెంచలయ్య కుటుంబానికి ఎవరైనా సహాయం చేయటానికి మానవత్వంతో ముందుకు రావాలని కోరారు. అధికారులు, నాయకులు వెంటనే స్పందించి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ బిన్ సువడుగల్ సంస్థ డైరెక్టర్ భూపతి మోహన్ సాయి,బహుజన యూత్ ఫోర్స్ నాయకులు శ్రీరామ్ శివప్రసాద్,పనబాక హేమంత్,దాసరి అశోక్ కాంబ్లే,దేవా బేకరీస్ అధినేత దేవా తుపిలి వినోద్,పల్లం రాజశేఖర్, తుపిలి రేవంత్,తుపిలి నిరంజన్,మీడియా మిత్రులు స్వరూప్,మునిరాజా, చెన్నకేశవులు,బహుజన యువత పాల్గొన్నారు.



## వరవ కాలువను సైతం పూడ్చేశారు

**బాలాయపల్లి (మనుస్సులో మాట):–** తిరుపతి జిల్లా బాలాయపల్లి మండలం సుబ్రహ్మణ్యం గ్రామంలో గ్రామానికి చెందిన వ్యక్తి ఆదివారం ఆక్రమించి ఎక్స్వేటర్ తో చదును చేశారు.గ్రామ రైతులు సమాచారం మేరకు బాలాయపల్లి – సుబ్రమణ్యం గ్రామంకు వేళ్లే మార్గం గ్రామా సమీపంలో తారు రోడ్డు అనుకుని కల్వర్టు పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తు. వర్షం నీరు వేళ్లుతున్నా వరవకాలువను ఏకంగా ఆక్రమించి చదును చేశారు. అడిగిన రైతులపైకి తిరగపడతున్నారని తెలిపారు. భూ ఆక్రమణ దారులు ఆదివారం వస్తే ప్రభుత్వ భూమే గా...చేసేయి. రెవిన్యూ అధికారులు అడిగిది లేదని భూ ఆక్రమణలు అధికంగా ఉన్నాయని ఆరోపణలు లేక పోలేదు.

## శ్రీ శ్రీ శ్రీ చతుర్భుజ మహాలక్ష్మి అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు నేదురుమల్లి కి ఆహ్వాన పత్రిక



**తిరుపతి జిల్లా బ్యూరో మే 17(మనసులో మాట):** వాకాడు మండలం గొల్లపాళెం గ్రామపంచాయతీలో వెలిసియున్న శ్రీ శ్రీ శ్రీ చతుర్భుజ మహాలక్ష్మి అమ్మవారి 21వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 19-05-2026 తేదీన గొల్లపాలెం లో జరుగును ఈ వార్షిక బ్రహ్మోత్సవ లకు శ్రీ శ్రీ శ్రీ చతుర్భుజ మహాలక్ష్మి అమ్మవారి ధర్మకర్త మండలి అధ్యక్షుడు పాపా రెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి వాకాడు లోని నేదురుమల్లి నివాసంలో వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ని కలిసి వార్షిక బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రానికను ఇచ్చి ఆహ్వాదించారు. అనంతరం రామ్ కుమార్ రెడ్డి వాకాడు, చిట్టమూరు, కోట మండల నాయకులతో కలిసి తాజా రాజకీయాల గురించి చర్చించుకున్నారు.

### ఈ నెల 19న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు

## నెల్లూరు జిల్లా పర్యటన

నెల్లూరుజిల్లా బ్యూరో ( మనసులో మాట )మే 17 : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 19వ తేదీన ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి మే 19వ తేదీ ఉదయం 9.00 గంటలకు గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఉండవల్లి గ్రామంలోని నివాసం వద్ద హెలిప్యాడ్ నుండి హెలికాప్టర్లో బయలుదేరి, ఉదయం 10.00 గంటలకు కావలి మండలం తుమ్మలపెంట గ్రామ హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడ ప్రజాప్రతినిధులు, అధికారులు, ఇతరులు స్వాగతం పలుకుతారు. అనంతరం ఉదయం 10.15 గంటలకు తుమ్మలపెంట గ్రామంలోని ప్రజా వేదిక సమావేశ ప్రాంగణానికి చేరుకుని, ఉదయం 10.15 గంటల నుండి మధ్యాహ్నం 12.10 గంటల వరకు నిర్వహించే "మత్స్యకారుల సేవలో" కార్యక్రమంలో పాల్గొంటారు. తదుపరి మధ్యాహ్నం 12.45 గంటలకు తుమ్మలపెంటలో ఏర్పాటు చేసిన ఇంటరాక్షన్ వేదిక వద్ద మత్స్యకారులతో ముఖాముఖి సమావేశంలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 1.30 గంటలకు పార్టీ కేడర్ సమావేశ వేదికకు చేరుకుని, మధ్యాహ్నం 3.00 గంటల వరకు పార్టీ కేడర్ సమావేశంలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 3.15 గంటలకు తుమ్మలపెంట హెలిప్యాడ్ నుండి హెలికాప్టర్లో బయలుదేరి, చిత్తూరు జిల్లాకు వెళ్తారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

### వాకాడు మండలం గొల్లపాళెం గ్రామంలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ చతుర్భుజ మహాలక్ష్మి అమ్మవారు

# అంగరంగ వైభవం గా 21 వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు



**నెల్లూరు జిల్లా బ్యూరో ( మనసులో మాట ) మే 17:** ఉమ్మడి నెల్లూరు జిల్లా, వాకాడు మండలం, గొల్ల పాళెం గ్రామంలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ చతుర్భుజ మహాలక్ష్మి అమ్మవారి 21 వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవం గా నిర్వహించేందుకు ఆలయ ధర్మ కర్త, మాజీ వాకాడు ఏఎంసీ చైర్మన్, టీడీపీ నేత పాపారెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు.శ్రీ శ్రీ చతుర్భుజ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంకు ఆహ్లాదకరమైన రంగులు, చలువ పందిళ్ళు, విద్యుత్ అలంకరణ, పరిసరాల ప్రాంతాలు క్లినింగ్, పార్కింగ్ ఏర్పాట్లు, డాన్స్ ప్రోగ్రాం కు స్టేజ్, ఫ్లెక్స్ లు ఇలా అన్నీ రకాల ఏర్పాట్లుల్లో పాపా రెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి దగ్గర ఉండి పనులు పరివేక్షణ చేస్తున్నారు. గొల్లపాళెం లోని శ్రీ శ్రీ చతుర్భుజ మహాలక్ష్మి అమ్మవారివార్షిక బ్రహ్మోత్సవాలు అంటే ఈ ప్రాంతంలో ఎంతో సందడి నెలకొంటుంది.మే 19వ తేదీ మంగళవారం ఉదయం 8 గంటలకు శ్రీ శ్రీ చతుర్భుజ మహాలక్ష్మి అమ్మవారి పూజ కార్యక్రమాలు ఉదయం 8 గంటల నుండి గో పూజ గణపతి పూజ అభిషేకం హోమాలు తో ,శ్రీ శ్రీ చతుర్భుజ మహాలక్ష్మి పూజ కార్యక్రమాలు వేదంపండితులు నిర్వహిస్తారు. సాయంత్రం 5 గంటలకు సామూహిక దేవి సహస్ర నామవాళి, కుంకుమ పూజ, తీర్ద ప్రసాదాల వితరణ కార్యక్రమంతో పూజ కార్యక్రమాలు ముగిస్తాయి. 19వ తేది రాత్రి 7 గంటలకు మ్యూజికల్ స్టేజ్ ప్రోగ్రాంమ్ (సినీ కళాకారులు చే )శక్తి ఈవెంట్స్ ఆర్కెస్ట్రా –చెన్నైవారి కొలహాలంగా ప్రారంభం ఈ వెంట్స్ లో యాంకర్లు దీప్తి నల్లమత్తు,హాని వడ్డీ – ఢీ ప్రోగ్రాం ఆర్టిస్ట్ దిలీఫ్, సర్వరి మరియు వారి టీం అలరించనుంది. ఈవెంట్స్ లో సింగర్స్ శ్రీకృష్ణ, సాహిత్య చాంగంటి,దామిని సందడి చేస్తూ.ప్రముఖ సినీ కళాకారులు, ప్రముఖ సినీ హీరోయిన్ హెబ్బా పటేల్ చే స్పెషల్ డాన్స్ ప్రోగ్రాం ఎంతో సందడిగా యువతను విశేషంగా ఆకర్షణ పరిస్థితి నెలకొంటుంది. ఈవేడుకల్లో ముఖ్య అతిధులుగా సినీ యాక్టర్ చిన్నా మరియు సినీ ప్రముఖులుపాల్గొనున్నారు.

అమ్మవారి ఉత్సవ వేడుకలకు ప్రజలు, రాజకీయ నాయుకులు, అందరూ పార్టీలకు అతీతంగా పాల్గొన్నీ అమ్మవారి ఆశీస్సులు పొందాలని అందరికి ఆలయ ధర్మ కర్త పాపా రెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి ఆహ్వానం పలికారు.

# ఎర్ర బాడ్జీలతో విధులకు హాజరు కావాలి

### ఏపీ ఎస్ ఆర్ టి సి ఎంప్లాయిస్ యూనియన్ పిలుపు



ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి ఆర్టిసి డిపోలో అధ్యక్ష కార్యదర్శులు పురుషోత్తమాచారి, లింగమూర్తి ఆధ్వర్యంలో ఎర్ర బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా 39 డిమాండ్లను వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీ ద్వారానే నడపాలని, ప్రైవేటీకరణను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కొత్త బస్సులు కొనుగోలు చేయాలని, శ్రీ శక్తి పథకం వల్ల ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించాలని కోరారు. అలాగే ఉద్యోగ భద్రతకు సంబంధించిన సర్క్యులర్ నెం.01/2019 అమలు చేయాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేస్తూ ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న డీఏ, పీఆర్సీ బకాయిలను చెల్లించి, ఐఆర్ ప్రకటించి కొత్త పీఆర్సీ కమిషన్‌ను నియమించాలని కోరారు. టిమ్ డ్యామేజ్ రికవరిలను రద్దు చేసి కొత్త టిమ్‌లను ప్రవేశపెట్టాలని, మెకానిక్, అర్టిజన్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి రికవరిలను నిలిపివేయాలని పేర్కొన్నారు. నాన్ ఆపరేషన్ ఉద్యోగుల సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మురళి, రోశయ్య, ఖ జ రెడ్డి, కుప్పయ్య, రామకృష్ణ, ఎం ఎం సి బాబు, జి రామకృష్ణ, సల్వి కుమార్, పిఎస్ ప్రసాద్, గురవారెడ్డి, వెంకటాద్రి, వై కే మూర్తి, రమణ,మురళి, మోహన్ బాబు పాల్గొన్నారు.

# డివిజన్ డిలిమిటేషన్ ప్రతిపాదనలు తయారు చేయాలి




**పలమనేరు మే 17( మనసులో మాట):** ఏపీ ప్రభుత్వం వారి జీవో ఎంఎస్ నెంబర్ 64,24-3-2026 అనుసరించిన సంచాలకులు పురపాలక శాఖ ఏపీ గుంటూరు వారి సర్కులర్ నెంబర్13032/2/2026- హెచ్1 +1, 25-4-2026 పలమనేరు పురపాలక సంఘం నందు సాధారణ ఎన్నికల మేరకు ముందుగా వార్డు డివిజన్ డైలిమిటేషన్ ప్రతిపాదనలు తయారు చేయవలసినదిగా ఆదేశాలు జారీ చేశారు. ఇందులో2011 మొత్తం జనాభా పై 36 వార్డులకు విభజించిన జనాభా పై 10 శాతం ఎక్కువ లేదా తక్కువ ప్రకారం అన్ని వార్డులు నందు నమూనా సహజ సరిహద్దులతో వార్డు విభజన ప్రతిపాదనలు తయారు చేయవలసినదిగా సూచించారు. వార్డు విభజన తయారు చేసిన ప్రతిపాదనలపై ప్రజలు ప్రజా ప్రతినిధుల నుండి సూచనల మేరకు ప్రతిపాదనలు ప్రచురించవలసినదిగా ఆదేశాలు జారీ జారీ చేయడమైనది. ఆదేశాల మేరకు వార్డు విభజన తలుపు మెంబర్ ప్రతిపాదనకు తయారు చేసి పలమనేరు పురపాలక సంఘం నోటీసు బోర్డు నందు అన్ని ప్రభుత్వ కార్యాలయంలో నోటీసు బోర్డులపై ప్రచురించబడును. వార్డు విభజన ప్రతిపాదనపై మీ యొక్క సూచనలు 18-5-2026 నుండి24-5-2026 లోపు లిఖితపూర్వకంగా పలమనేరు పురపాలక సంఘ కార్యాలయమునకు సమర్పించవలసినదిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, మున్సిపల్ మేనేజర్ ఖాదర్ మోహిద్దీన్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఇందిరా, సచివాలయ వార్డ్ ప్లానింగ్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.